


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం


సోమవారం 31 ఆగష్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2




# సూర్యాపేటలో ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు








భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

శ్రావణమాసంలో విశేషమైన బోనాల లో భాగంగా ఆదివారం సూర్యాపేటలోని తాళ్లగడ్డలో వేంచేసి ఉన్న శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. కోళ్లు మేకపోతులను బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఏఐసిసి నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తన అభిమానులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా ఆషాఢ మాసం తో పాటు శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాలు నిర్వహిస్తారని తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపం టలతో వృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పట్టణ సీఐ వెంకటయ్య పోలీస్ బందోబస్తు నిర్వహించడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ ఎస్ఐ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం


భానుపురి /సూర్యాపేట రూరల్

సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు (రాయినిగూడెం)లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ప్రజా వేదికగా పనిచేయాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పార్టీ నాయకులు, కార్యకర్తల దృష్టికి తీసుకువచ్చేలా కార్యాలయం వారధిగా నిలవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి,



ప్రతికుటుంబానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ గంగా భవానిఎడ్ల వీరమల్లు యాదవ్, 11వ వార్డు కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు నంద్యాల మహేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన కక్కిరేణి శ్రీనివాస్



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్ లో తన చిన్ననాటి మిత్రుడు,7వ తరగతిలో క్లాస్ మెంట్ శ్రీరంగం శ్రీనివాసు కుమారుడు వెంకటరమణ వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, తన చిన్ననాటి మిత్రులు కొండూరు వెంకటరమణ చిలకల శ్రీనివాస్ హలీం ఖమ్మం పాటి శ్రీను లతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న ప్రభుత్వ హైస్కూల్ (నేటి గందూరి జానకమ్మ మెమోరియల్ స్కూల్) లో చదువుకున్నప్పటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా మిత్రులతో కలిసి గుర్తు చేసుకున్నారు.

## బుల్లెట్ ట్రైన్ దీక్ష లో అంగన్వాడి మహిళలు



భానుపురి /సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధించే ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలో 17వ రోజు ఆదివారం అంగన్వాడి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల రాజధానుల మధ్యలో ఉన్న సూర్యాపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైలు మార్గాన్ని సాధించుకోలేకపోతునామన్నారు.కేంద్రం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా ఇచ్చినట్టే ఇచ్చి పక్కదోవ పట్టిస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు.ఈ దీక్షలో అంగన్వాడీలు భాస్కరమ్మ, వసంత,ఏకలక్ష్మి సంతోషకుమారి, వెలుగు వనిత, పాల్గొన్నారు.

# అనిత గార్డెన్ ప్రారంభం




భానుపురి/ఆత్మకూరు ఎస్

ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అనిత గార్డెన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ శేఖర్ -- అనిత దంపతుల కుమారుడు, కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు ధరించిన చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, వారిని ఆశీర్వదించారు. చిన్నారులు ఆయురా రోగ్యాలతో, సుఖసం తోషాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధు మిత్రులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై వుండాలి

భానుపురి/సూర్యాపేట కల్చరల్

ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై వుండాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజి ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. సూర్యాపేట పట్టణం తాళ్లగడ్డ లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా, నేడు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ శుభ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక మన బోనాల పండుగ. . ఆ తల్లి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు & మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ



సత్యనారాయణ , బిజెపి పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, కర్నాటి కీషన్,ఎండి అబిద్, చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేందర్ , పల్సమల్సూర్ గౌడ్, బండపల్లి శ్రీనివాస్, యార్లగడ్డ రామారావు, తాళ్లపల్లి మధు లు పాల్గొన్నారు

## యూపీ--బీహార్ దాబా ప్రారంభం



భానుపురి/రాయినిగూడెం

సూర్యాపేట పట్టణంలోని రాయినిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన “యూపీ--బీహార్ దాబా”ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాబా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాలు నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

భానుపురి/మిర్యాలగూడ



దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ పెద్ద పూజారి ధీరావత్ మాలు నాయక్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి మాలు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మాలు నాయక్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు. వారి వెంట ఎండి యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ధీరావత్ పాచు నాయక్ ,భాషా నాయక్ ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాలునాయక్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇల్లు లేని వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

భానుపురి/సూర్యాపేట టౌన్

ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు(రాయిని గూడెం) లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగా భవాని వీరమల్లు యాదవ్ 11వ వార్డు అధ్యక్షుడు నంద్యాల మహేష్ రెడ్డి లతో కలిసి ఉప్పునూతల మంగమ్మ, సందనబోయిన రేణుకలఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశల వారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు



200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిబీగూడెం గ్రామంలో పోలీస్ కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్









భానుపురి /సూర్యాపేట

బిబి గూడెం గ్రామంలో ఆదివారం పోలీస్ లు కార్డన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలోకి వచ్చే పోయే అన్ని మార్గాలను పోలీసు అధీనంలో ఉంచి గ్రామంలో ప్రతి ఇల్లు తనిఖీ చేసి భద్రత అంశాలు పర్యవేక్షణ చేశారు. అనుమానితుల గురించి తనిఖీ చేసి ఫింగర్ ప్రింట్ డివైస్ తో వెలి ముద్రలను పరిశీలించారు. సరైన అనుమతి పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, 4 కార్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ స్థానిక గ్రామ ప్రజలతో మాట్లాడి సామాజిక అంశాల పట్ల భద్రత పరమైన చర్యల పట్ల అవగాహన కల్పించారు. వాహనాలకు అనుమతి పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేకపోతే నేరాలు ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపు కష్టమవుతుందని పోలీసు దర్యాప్తు ఇబ్బంది అవుతుందని. ప్రజల భద్రత కోసం రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారంతో ఆధునిక పోలీసింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. నేరాల నివారణలో ప్రజలు పోలీస్ తో భాగస్వామ్యం కావాలని గ్రామాలలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత ఆదర్శంగా ఉండాలని అన్నారు. కొత్త వారికి ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. అనుమానం కలిగే లా ఎవరైనా వ్యక్తులు తారసపడిన అనుమానిత వ్యాపారాలు నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని 112 తెలియజేయాలని తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ లాంటివి మన గ్రామంలో రాకుండా భావితరాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు చిన్న విన్నమవుతున్నాయని ప్రయాణ సమయ ంలో ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణిం చాలని తెలిపారు. సైబర్ మోసాల వల్ల ఆర్థిక నష్టం జరుగుతుందని, అత్యాశకు పోయి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు తెలియజేయడం వల్ల సైబర్ మోసాలకు గురవుతున్నారని అన్నారు.